06ATP27_06ATP27.qxd 10-03-2024 PM 11:10 Page 1



## అరాచక పాలన అంతమే కూటమి లక్ష్యం..!

**- తల్లి, చెల్లిని తరిమేసిన జగన్‌కు పవన్‌ను వ్యక్తిగతంగా విమర్శించే అర్హతలేదు - ఉరవకొండ శంఖారావం సభలో జనసేన సమన్వయకర్త గౌతమ్‌కుమార్**

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త



శంఖారావం సభలో ప్రసంగిస్తున్న జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త గౌతమ్‌కుమార్

రాష్ట్రంలో జగన్ అరాచక పాలన అంతమే లక్ష్యంగా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలిసి పనిచేస్తున్నారని జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త గౌతమ్‌కుమార్ అన్నారు. ఉరవకొండలో ఆదివారం జరిగిన శంఖారావం సభలో ఆయన ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అడ్డగోలు దోపిడీ తప్ప అభివృద్ధి లేదన్నారు. రాష్ట్రానికి రాజధాని లేదని అమరావతి నిర్మాణం ఆగిపోయిందని, మెగా డీఎస్సీ ఊసే లేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేదన్నారు. తల్లి, చెల్లిను తరిమేసిన జగన్‌కు పవన్‌కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా విమర్శించే అర్హత లేదన్నారు. వైనాట్ 175 అంటున్న జగన్ పులివేందులలో కూడా గెలిచే పరిస్థితి లేదని తాము వైనాట్ పులివేందుల అని అంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఉరవకొండకు నిధులు తెచ్చి అభివృద్ధి చేసింది పయ్యావుల కేశవేనని ఆయన్ను మరొకమారు గెలిపించి మన ప్రాంతం గళాన్ని వినిపించేందుకు ఇరు పార్టీల నేతలు కృషి చేయాలన్నారు. ముంపునకు గురైన గ్రామాల్లో తన సొంత భూమిలో పట్టాలు పంపిణీ చేసిన గొప్ప మనసున్న నాయకుడు కేశవ్ అని కొనియాడారు. ఈసారి ఉరవకొండలో కేశవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి చరిత్రను తిరగరాస్తామని గౌతమ్‌కుమార్ అన్నారు.

## నేడు సిడిమాను ఉత్సవాలు

అమరాపురం,మార్చి 10,ప్రభాతవార్త:

మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సిడిమాను ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్,దేవాదాయ శాఖ ఈఓ నరసింహమూర్తిలు తెలిపారు.ఈ కార్యక్రమం నందు భక్తులు లధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పేద ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి

ధర్మవరం రూరల్, మార్చి 10 ప్రభాతవార్త



వైద్య శిభిరం నిర్వహిస్తున్న దృశ్యం

పేద ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉందని రోటరీ క్లబ్ అధ్యక్షులు బి.జయసింహా కార్యదర్శి డి.నాగభూషణ, కోశాధికారి వై.సుదర్శన్ గుప్తా, ఉపాధ్యక్షుడు కె.నరేందర్‌రెడ్డి, క్యాంపు చైర్మన్ బి.రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిభిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు మా రోటరీ క్లబ్ తరపున దాదాపుగా 32,500 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించామని తెలిపారు ఈ శిభిరంలో ఆపరేషన్‌కు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్‌తోపాటు ఉచితంగా అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిభిరానికి దాతలుగా కిర్తిశేషులు ఎం.నారాయణమ్మ అండ్ కీర్తిశేషులు చిన్న నారాయణ జ్ఞాపకార్థం వీరి కోడళ్లు, కుమారులు పార్వతమ్మ అండ్ రామాంజినేయులు, యశోద, అశోక్‌కుమార్, మనవరాలు మోక్షజ్ఞ వ్యవహరించడం జరిగిందని తెలిపారు. ఇందులో 167 మంది కంటి పరీక్షల కొరకు రోగులు హాజరుకాగా అందులో 112 మంది ఆపరేషన్‌కు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్‌కు ఎంపికైన వారిని ఉచితంగా బెంగుళూరుకు తీసుకెళ్లి ఉచిత ఆపరేషన్‌తోపాటు ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ శిభిరంలో బిపి, షుగర్ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనాల శివయ్య, మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి, పెరుమాలదాస్, మనోహర్ గుప్తా, సత్రశాల ప్రసన్నకుమార్, సోలిగాల్ల వెకటేషులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయునికి డాక్టరేట్ ప్రదానం

గుంతకల్లు, మార్చి 10 ప్రభాతవార్త



కె.రామకృష్ణ

పట్టణంలోని శ్రీరాధాకృష్ణ మున్సిపల్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కె.రామకృష్ణకు శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. "స్టడీస్ ఆన్ సింథసీస్, క్యారెక్టరైజేషన్, వ్యాలిడేషన్ మరియు అప్లికేషన్ ఆఫ్ నానో పార్టీ స్కిల్స్ ఫ్రం ఫైకాస్ మొల్లీస్ వాల్-ఏ మెడిషనల్ ప్లాంట్ స్పెసిస్" అనే అంశంపై పరిశోధన చేయడం పట్ల ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆయన నేషనల్ సైన్స్ కాంగ్రెస్‌తో సహా పలు జాతీయ సెమినార్లు, వర్క్‌షాపుల్లో పాల్గొని ప్రసంగించారు. ఆయనకు డాక్టరేట్ రావడం పట్ల తోటి ఉపాధ్యాయులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## అనాధ శవానికి అంతిమసంస్కారాలు

గుంతకల్లు, మార్చి 10 ప్రభాతవార్త



మృతదేహాన్ని తీసుకెళుతున్న దృశ్యం

ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో ఓ అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో 60 సంవత్సరాల వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందాడు. శవాన్ని తీసుకెళ్లడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో సమితి సభ్యులు స్పందించి ఆదివారం పాత గుంతకల్లులోని హిందూస్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్, ఉపాధ్యక్షులు కేశవ, సభ్యులు రవీంద్ర, పురుషోత్తం, మహేష్, రాజశేఖర్, లింగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుయువత జిల్లా కార్యదర్శి వేణు మృతి

గుత్తి, మార్చి 10 ప్రభాతవార్త



వేణుగోపాల్‌నాయుడు (ఫైల్‌ఫోటో)

అనంతపురం జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు (32) అనారోగ్యంతో మృతి చెందాడు. పట్టణంలోని బిసి కాలనీలో నివాసం వుంటున్న ఇతను గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడేవాడు. వ్యాధి తీవ్రతరం కావడంతో హైదరాబాద్‌కు తరలించగా అక్కడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు సంతానం వున్నారు. అతని మృతి పట్ల పిజెఆర్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## మద్యం దుకాణంలో భారీ చోరి

**- రూ. 10,98,550 నగదుతో పాటు రూ. 3,33,310 విలువ చేసే మద్యం**

బత్తలపల్లి, మార్చి 10 ప్రభాతవార్త



మద్యం దుకాణంలో పరిశీలిస్తున్న డిఎస్పీ శ్రీనివాసులు, సిబ్బంది



బ్యాంకులోని సిసి పుటేజీని పరిశీలిస్తున్న డిఎస్పీ, ఎక్సైజ్ సిఐ



సూపర్‌వైజర్‌తో వివరాలు తెలుసుకుంటున్న ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ బాలక్రిష్ణ, సిఐ ఆరోహణరావు

మండల కేంద్రంలోని ప్రభుత్వ మద్యం దుకాణంలో గుర్తుతెలియని వ్యక్తులు భారీ మొత్తంలో చోరీకి పాల్పడ్డారు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలోని ధర్మవరం రోడ్డుకు బ్యాంక్ సమీపంలో వున్న మద్యం దుకాణంలో సూపర్‌వైజర్‌గా విజయ్ కుమార్, సేల్స్ మెన్‌గా రామచంద్రారెడ్డి, నారాయణస్వామి నాయక్‌లు విధు లు నిర్వహిస్తున్నారు.. వీరు ప్రతి రోజూ మద్యం విక్రమించగా వచ్చిన నగదును దుకాణంలో ఏర్పాటు చేసిన లాకర్‌లో వుంచి మరుసటి రోజు బ్యాంకులో డిపాజిట్ చేస్తుంటారు. అయితే శివరాత్రి పండుగ సందర్భంగా బ్యాంకు రెండురోజుల పాటు శెలవు రావడంతో విక్రయించగా వచ్చిన నగదు ను లాకర్‌లో వుంచి తాళం వేసుకని వెళ్లిపోయారు. దుకాణంలో సరిగ్గా సౌకర్యాలు లేకపోవడం, దుకాణం లోపలకు వుండడంతో దొంగలకు అణువుగా మారింది. గుర్తుతెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి దుకాణాలకు వేసిన తాళాలు మెండి లోపలికి వెళ్లి సిసి కెమరాలు ధ్వంసం చేసి హార్డ్ డిస్కును సైతం ఎత్తుకెళ్లారు. అనంతరం లాకర్ తాళంపగులగొట్టి నగదును తీసుకోవడంతో పాటు రూ. 3,33,310ల విలువ చేసే మద్యంను ఎత్తుకెళ్లా రు. దీంతో రూ. 10,98,550ల నగదుతో కలిపి రూ. 14,31,860లు చోరీ జరిగినట్లు అధికారులు తెలిపారు. ఇంతటి చోరీ జరుగుతున్నా వాచ్‌మెన్‌లు నరసింహులు, రామచంద్రలో నిద్రమత్తులో వుండిపోయినట్లు పోలీసులు తెలిపారు. వాచ్‌మెన్ నరసింహులు తెల్లవారుజామున దుకాణానికి తాళాలు తీసివుండడం గమనించి దుకాణంలోకి వెళ్లి పరిశీలించి సూపర్‌వైజర్‌కు, సేల్స్ మెన్‌కు సమాచారమందించినట్లు తెలిపారు. వారు దుకాణానికి చేరుకుని పోలీసులకు సమాచారమందించగా హెడ్‌కానిస్టేబుల్ రామాంజనేయులు అక్కడికి చేరుకుని ఉన్నతాధికారులకు సమాచారం తెలియజేశారు. సమాచారం అందుకున్నన ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమీషనర్, బాలక్రిష్ణ, ఎక్సైజ్ సిఐ గౌరిప్రియ, ఎస్ నారాయణ డిపో సిబ్బంది బత్తలపల్లికి చేరుకుని చోరి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధర్మవరం డిఎస్పీన శ్రీనివాసులు, రూరల్ సిఐ ఆరోహణరావు, ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తిలు తమ సిబ్బందితో దుకాణం వద్దకు చేరుకుని అక్కడ వున్న దుకాణదారులను, వాచ్‌మెన్‌లను విచారించారు. అనంతరం పరిసరాలతో పాటు సమీపంలోని బ్యాంకులోని సిసి టివి పుటేజిని, దుకాణంలోని సిసి కెమరాలను పరిశీలించారు. పుట్టపర్తి నుండి క్లూస్ టీం వచ్చి ఆధారాలను సేకరించారు. సూపర్‌వైజర్ విజయ్‌కుమార్ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఆరోహణరావు తెలిపారు.

## మహిళల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

గుంతకల్లు, మార్చి 10 ప్రభాతవార్త




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మహిళలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పిస్తామని చెబుతున్న ప్రభుత్వాలు వారికి వున్న హక్కులను కాలరాస్తున్నాయని సిఐడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి మణి, నియోజకవర్గం కార్యదర్శి ఆశాబీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుండి 60 అడుగుల రోడ్డు, పొట్టి శ్రీరాములు సర్కిల్, ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ విధానాలను అవలంభించడం వల్ల మహిళలపై హింస, అత్యాచారాలు ఎక్కువయ్యాయని ఆందోళన చేశారు. మహిళలను అశ్లీలంగా చూపెడుతూ వారి గౌరవాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో సమానత్వం వచ్చినప్పుడే మహిళలకు నిజమైన సాధికారత లభిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐడబ్ల్యు పట్టణ కార్యదర్శి మాబూనీ, సభ్యులు స్వర్ణ, ఐఎఫ్‌టియు నియోజకవర్గం కార్యదర్శి చిన్నా, జిలాన్, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలి

గుత్తి, మార్చి 10 ప్రభాతవార్త



బహుమతులు అందచేస్తున్న దృశ్యం

నేటి సమాజంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబానికి చేయూత ఇవ్వాల్సి న ఆవశ్యకత ఎంతైనా వుందని ఎంపిపి విశాలాక్షి, మున్సిల్‌వైస్‌చైర్మన్ బిందు వరలక్ష్మియాదవ్, గేట్స్ కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి పేర్కొన్నారు. స్థానిక సత్యసాయిసేవామందిరంలో ఆదివారం శ్రీకృష్ణదేవ రాయల బలిజ మహాసంఘం అధ్యక్షులు కందుల హేమలత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు క్రీడా పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బండి సత్యనారాయణ, పసుపులేటి సురేష్, సునీల్‌రాయల్, కప్పట్రాళ్ల సురేష్, పగడాల శీనా, కేదారేశ్వర్, వరలక్ష్మి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుడిబండ పశువుల సంత వేలం పాట

గుడిబండ, మార్చి 10 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలో జరిగే వారపు పవువుల సంతను నేడు సోమవారం స్థానిక సర్పంచు కరుణాగౌడ్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డి నాగరాజునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువుల సంత వేలం పాటలో పాల్గొనేవారు ఆరు లక్షల రూపాయలు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చని అలాగే వేలం పాటలో పాల్గొనేవారు పంచాయితీకి ఎటువంటి బకాయిలు ఉండరాదని, పంచాయితీ షరతులకు లోబడి వేలం పాట నిర్వహించబడుతుందని కావున ఆసక్తి ఉన్న వారు వేలంపాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

## తట్రకల్లులో వైభవంగా వీరభద్రస్వామి రథోత్సవం

**-భక్తి శ్రద్ధలతో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణోత్సవం**

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త



వీరభద్రస్వామి రథోత్సవం దృశ్యం



భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఉత్సవమూర్తులు

వజ్రకరూరు మండల పరిధిలోని తట్రకల్లు గ్రామంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మాఘ శుద్ధ అమావాస్య ఆదివారం సాయంత్రం మహాశివరాత్రి పర్వదిన వేడుకల్లో భాగంగా వీరభద్రస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. సాయంత్రం భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఉత్సవమూర్తులను మేళతాళాలు మధ్య రథంలో కొలువుదీర్చి ఓం నమో వీరభద్రాయ అంటూ భక్తులు రథాన్ని లాగారు. రథాన్ని ఆలయం నుండి ఎదురు బసవన్న గుడి వరకు లాగి తిరిగి యధాస్థానానికి చేర్చారు. ఆలయఅర్చకులు రాఘవేంద్రస్వామి,మల్లికార్జునస్వామిఆధ్వర్యంలో రథోత్సవ పూజా కార్యక్రమాలు కొనసాగగా రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## నింబగల్లులో ఘనంగా పిరమిడ్ ధ్యాన కేంద్రం 15వ వార్షికోత్సవం

**-ధ్యానం యొక్క విశిష్టతను తెలియజేసిన గురువులు**

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త



కేక్ కటింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో ఆదివారం యోగి వేమన పిరమిడ్ ధ్యాన కేంద్రం 15వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమాల్లో ధ్యాన గురువులు ధ్యానం వల్ల కలిగే ప్రయోజనాలను ధ్యానులకు తెలియజేశారు. శాఖాహారం భుజించడంవల్ల శరీరానికి, సమాజానికి చేకూరే మంచిని వివరించారు. రాత్రి ధ్యానుల సమక్షంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ లోబ్ సాంగ్ రాంపా పిరమిడ్ ధ్యాన కేంద్రం వ్యవస్థాపకులు దివంగత వెంకటేశులు సతీమణి లీలావతి, పిరమిడ్ ధ్యాన సీనియర్ మాస్టర్ లీలావతి, రవి, నింబగల్లు మాస్టర్ హరి, శివకుమార్, వెంకటేశులు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కొనసాగిన నిస్వార్థ 10వ వార్షికోత్సవ వేడుకలు

**- హాజరైన ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్రస్వామి, రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ - వివిధ సంస్థలు, విద్యను ఉచితంగా బోధిస్తున్న ఉపాధ్యాయులకు సన్మానం**

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న గవిమఠం ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్రస్వామి

నవతర సామాజిక స్వచ్ఛంధ సేవా సంస్థ 10వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రెండవ రోజు అట్టహాసంగా కొనసాగాయి. సంస్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ ఆధ్వర్యంలో స్థానిక షిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో జరిగిన వేడుకలకు గవిమఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రమహాస్వామి, రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్, బిక్షమయ్య గురూజీ, డాక్టర్ భాస్కర్‌నాయుడు తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ స్వచ్ఛంధ సేవా సంస్థల నిర్వాహకులను, నిస్వార్థ ఉచిత కోచింగ్ క్యాంపులో నవోదయ, ఎన్‌ఎంఎంఎస్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నిస్వార్థ సంస్థ అంచలంచెలుగా ఎదుగుతూ సమాజానికి, విద్యార్థి లోకానికి ఎంతో సేవ చేస్తోందని కొనియాడారు. సంస్థ తమ సేవలను జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి నాగమల్లి ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్ అమలుకు చర్యలు తీసుకోండి..!

**-నారా లోకేష్‌కు విన్నవించిన ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు**

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త



నారా లోకేష్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు వినతిపత్రం అందించింది. ఆదివారం ఉరవకొండలో జరిగిన శంఖారావం సభకు నారా లోకేష్ హాజరుకాగా స్థానిక ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సమక్షంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆయన్ను కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జీఓ నంబర్ 117 రద్దు చేయాలని, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షనర్స్‌కు యాధావిధిగా కొనసాగించాలని, కేజీబీవీలో పనిచేస్తున్న టీచింగ్ స్టాఫ్‌ను రెగ్యూలర్ చేయాలని ఆయన దృష్టికి తెచ్చారు. ఉద్యోగులకు ఐఆర్ 30శాతం అమలు చేయాలని, ఉపాధ్యాయులను భోదనేతర కార్యక్రమాలకు మినహాయింపు ఇవ్వాలని, విద్యకు సంబంధించిన యాప్స్‌ల భారం తగ్గించాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బి.హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే భాస్కర్, విడపనకల్లు మండల ప్రధాన కార్యదర్శి తలారి నరసింహులు, ఉరవకొండ మండల పూర్వ అధ్యక్షుడు కపట్రాళ్ల దాదాఖలంధర్, వజ్రకరూరు మండలం పూర్వ అధ్యక్షుడు ఇమామ్‌సాబ్, నాయకులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకులంలో సజావుగా ప్రవేశ పరీక్షలు

**-5 తరగతిలో ప్రవేశ పరీక్షకు 80, ఇంటర్‌లో ప్రవేశ పరీక్షకు 49 మంది గైర్హాజరు**

ఉరవకొండ, మార్చి 10 ప్రభాతవార్త



5వ తరగతిలో ప్రవేశానికి జరిగిన పరీక్షను రాస్తున్న విద్యార్థులు



పరీక్షా పత్రాలను ఉరవకొండ పోలీస్ స్టేషన్‌లో భద్రపరుస్తున్న ప్రిన్సిపాల్ ఎన్.సునీత

పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో ఆదివారం జరిగిన 5వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశ పరీక్షలు సజావుగా కొనసాగాయి. 5వ తరగతిలో ప్రవేశాలకు జరిగిన పరీక్షకు 836 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 80 మంది గైర్హాజరుకాగా 756 మంది హాజరయ్యారని గురుకులం ప్రిన్సిపాల్ ఎన్.సునీత తెలిపారు. ఇంటర్ మోదటి సంవత్సరంలో ప్రవేశాలకు జరిగిన పరీక్షకు 396 మంది హాజరు కావాల్సి ఉండగా 49 మంది గైర్హాజరుకాగా 347 మంది హాజరయ్యారని తెలిపారు. పరీక్షలను అబ్జర్వర్ నారాయణ పర్యవేక్షించారన్నారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాలను ఉరవకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించి భద్రపర్చడం జరిగిందని ప్రిన్సిపాల్ వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

**- కాంగ్రెస్ మండల కన్వీనర్ నాగరాజు**

గుడిబండ, మార్చి 10 ప్రభాతవార్త



కాంగ్రెస్ మండల కన్వీనర్ నాగరాజు

మండల పరిధిలోని బూదిపల్లి గ్రామంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగరాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగరాజు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి, మాజీ ఏపిసిసి అధ్యక్షులు, సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు నేడు సోమవారం ఉదయం 10 గంటలకు బూదిపల్లి నాగభూషణం ఇంటి దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా అధ్యక్షులు మడకశిర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరవతారని కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 14న దాదులూరి పోతులయ్య గావుల మహోత్సవం

కనగానపల్లి, మార్చి 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని దాదులూరు గ్రామంలో వెలిసిన ప్రసిద్ధి చెందిన దేవాలయం దాదులూరు పోతులయ్య స్వామి గావుల మహోత్సవం ఈ నెల 14వ తేది గురువారం తెల్లవారుజామున జరుగునని ఆలయ కమిటీ వారు తెలిపారు. అలాగే 12వ తేదిన మంగళవారం యలవపూజ 13వ తేది బుధవారం బోనాలు అలాగే స్వామివారి గుడి చుట్టూ జ్యోతులు, బాణాలు, ఫలహార బండ్ల ప్రదక్షిణలు జరగనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ గావుల మహోత్సవానికి ఉమ్మడి అనంతపురం జిల్లానే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొంటారు.

## రామగిరిలో పోలీసు కవాతు

రామగిరి, మార్చి 10 ప్రభాతవార్త



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముందస్తుగా రామగిరిలో ఆదివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ పోలీసులతో కలిసి రామగిరిలోని పుర వీధుల గుండా కవాతు నిర్వహించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## తెలుగుదేశం, జనసేన, బిజెపి కలయిక చారిత్రాత్మకం

**- పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత**

పెనుకొండ, మార్చి 10 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సవిత

తెలుగుదేశం, జనసేన, బిజెపి కలయిక చారిత్రాత్మకం అని పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల కారణంగా చంద్రబాబునాయుడు పొత్తు నిర్ణయం తీసుకున్నారన్నారు. వైసీపీ నిరంకుశ పాలనను తుదముట్టించేందుకు టిడిపి, జనసేన, బిజెపి కలిసి పోటీ చేయనున్నామని ఆమె వివరించారు. జగన్ రెడ్డి పాలనలో అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారిందన్నారు. వైసీపీ పాలనలో ప్రభుత్వం అంటే కేవలం జగన్‌రెడ్డి, విజయాసయిరెడ్డి, సజ్జల రామకృష్ణరెడ్డి, ధనుంజయరెడ్డిలే అన్నారు. బిసిలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు లాంటిది. మొన్న జరిగిన జయహో బిసి కార్యక్రమం ద్వారా మరోసారి రుజువైందన్నారు. అరాచక జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు మూడుపార్టీలు కలిసివచ్చేఎన్నికల్లో పోటీ చేయనున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్రంలో ఉన్న బిజెపి పెద్దలకు నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చంద్రమౌళి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, జిల్లా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, మాజీ ఎంపిటిసి కృష్ణప్ప, సోమందేపల్లి టౌన్ ప్రెసిడెంట్ సూరి, మాజీ ఎంపిపి నరసింహులు, తిరుపతయ్య, సుబ్బరాయుడు, సానిపల్లి మాజీ డీలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

05ATP10_05ATP10.qxd 11-03-2024 AM 12:05 Page 1



## నిరుద్యోగులకి మోసం చేసిన ఘనత జగన్‌దే



సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మార్చి 10 ప్రభాతవార్త

గత ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ప్రతియేటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఒక్క జాబ్‌క్యాలెండర్ కూడా విడుదల చేయకుండా మోసం చేసిన ఘన త రాష్ట్రము ఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అని నియోజకవర్గ టిడిపి అబ్యర్థి కందికుంట వెంటకప్ర సాద్ విమర్శించారు. ఆదివారం స్థానిక వాల్మీకి పాఠశాలతలో ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావే శానికి టిడిపి యువనాయకులు, వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కు మార్‌రెడ్డి, జనసేన పార్టీ నాయకులు మంచి శివశంకర్‌తోపాటు కందికుంట వెంకట ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. జగన్ అధికారంలోకి వస్తే ఉద్యోగాలు వస్తా యని ఆశపడి వైసీపీకి ఓటు వేస్తే నిరుద్యోగులంతా వంచనకు గురయ్యారని ఆరోపించారు. ప్రజా స్వామ్యంలో ప్రభుత్వం సమాజం పట్ల ప్రజా సంక్షే మమే దైవకార్యంగా పని చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ అదికారంలోకి వస్తేనిరుద్యోగులకు ఉపాధి అవకాశాలతోపాటు ప్రతియేటా జాబ్‌క్యాలెండర్ విడుదలచేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ పెద్ద ఎత్తన పాల్గొన్నారు.

## బాబుతోనే భవిష్యత్తు

### - ఎ న్నికల ప్రచారంలో కందికుంట యశోధ దేవి



ఎన్నికల ప్రచారంనిర్వహిస్తున్న కందికుంట యశోధ దేవి

కదిరి, మార్చి 10 ప్రభాతవార్త

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతు ందని కదిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి కంది కుంట యశోధ దేవి పేర్కొ న్నా రు. ఆదివారం మున్సిపా లిటీ లోని 35వ వార్డులో కందికు ంట యశోధ దేవి ఆధ్వర్యంలో టిడిపి నాయ కులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా యశోధ దేవి వార్డులోకి ప్రవేశించగానే వార్డు ప్రజలు మహిళలు హారతులు ఇచ్చి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ హయాం లో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని, అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలం టే తెలుగుదే శం పార్టీని గెలిపించాలని, ముఖ్య మంత్రిగా చంద్రాబాబు నాయుడు, ఎమ్మెల్యేగా కందికుంటను గెలిపించాలని ఆమె విజ్ఞ ప్తి చేశారు. చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సిక్స్ పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాబు మోసపూరిత మాటలతో మోసపోకండి

### - ఎన్నికల ప్రచారంలో మగ్బుల్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మగ్బుల్ అహ్మద్

కదిరి, మార్చి 10 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు మోసపూరిత మాటలతో మోస పోకుండా అభివృద్ధి, సంక్షేమం చూసే వారికి పట్టం కట్టాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మగ్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం కదిరి మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో కౌన్సిలర్ బండారు శివమ్మ, మురళీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మగ్బుల్ అహ్మద్ మాట్లాడుతూ.. రాష్ట్రా నికి ద్రోహం చేసిన బిజెపితో జత కట్టిన బాబు, పవన్ కళ్యాణ్‌ను నమ్మవ ద్దన్నారు. రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనిం చాలంటే రెండోసారి ముఖ్య మంత్రి జగన్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న ఉపగ్రం థాలయ అధికారి సుబ్బరత్నమ్మకు ఆత్మీయ సన్మానం



సుబ్బరత్నమ్మకు ఆత్మీయ సన్మానం చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 10 ప్రభాతవార్త

అనంతపురంజిల్లా గ్రంథ్యాలయ సంస్థ కేంద్ర గ్రంథాలయంలో ఉప రగంథాలయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వి.సుబ్బరత్నమ్మ పదోన్నతిపై గుంటూరు జిల్లా గ్రం థాలయ సంస్థ కార్యదర్శిగా వెళ్తు న్న సందర్భంగా జిల్లా గ్రం థాలయ సంస్థ ఉద్యోగులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి చైర్మ న్ ఉమా మోహన్‌రెడ్డి అధ్ యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సుబ్బరత్నమ్మ భవి ష్యత్తులో ఇంకా ఎంతో ఉన్నత పదవులు పొందాలని బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు వై.ప్రతాప్‌రెడ్డి, బి.రవి కుమార్‌నాయుడు హెచ్ రామాం జినే యులు, గోవిందు, హెచ్.శ్రీని వాసులు, కమ్మన్న, జయరాము, ఇంతి యాజు, విజయభాస్కర్, కృష్ణ య్య, వీరనారాయణరెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, రామాంజి, నమ్మ కావేరి జిఎం.బాషా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వైసిపి పార్టీ కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు

నల్లచెరువు, మార్చి 10, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఆదివా రం మండల వైసిపి నాయకులు మండల జెడ్పిటిసి బసిరెడ్డి అని త విశ్వనాథ్‌రెడ్డి, బిసి కార్పోరే షన్ డైరెక్టర్ దశరథ రామయ్య నాయుడు, మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి, మండల వైసిపి నాయకుల ఆధ్వర్యంలో వైసిపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిం డం జరిగింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి మాట్లాడుతూ మండలంలోని పార్టీ కార్యకలాపాలకు సంబంధించి, పార్టీ సమావేశాలకు అనుగుణంగా ఉంటుందని, ముఖ్యమంత్రి చేపడుతున్న లైవ్ కార్యక్రమాలకు, పార్టీ సమావేశాలకు, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలకు అనుకూలంగా ఉంటుందని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సిద్ధం సభకు బయల్దేరిన కొక్కంటి క్రాస్ నాయకులు, కార్యకర్తలు



సిద్ధం సభకు బయల్దేరిన కొక్కంటి క్రాస్ వైసిపి నాయకులు, కార్యకర్తలు

తనకల్లు, మార్చి 10, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగస ˉమోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మ కంగా అద్దంకి నియోజ కవర్గంలోని మేదరమెట్లలో నిర్వహించిన సిద్ధం సభకు కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు బయల్దేరి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌లు ఎన్ని ఆటలాడినా వాళ్ళ ఆటలు సాగవని, మరల జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అవుతాడన్నారు. టిడిపి, జనసేన పార్టీలని నమ్మేవా ళ్ళు ఎవరూ లేరన్నారు. ఈ కార్యక్రమంలో కొండా సుధాకర్, గౌస్‌పీర్, ఎస్‌బాబు, అశోక్‌వర్ధన్‌రెడ్డి, మండ్లీపల్లి శీన, మదుకర్‌రెడ్డి, కొండా మల్లికార్జున, రెడ్డిపీరా తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మమాంబ ఉత్సవాల ఆదాయం లెక్కింపు



తిమ్మమాంబ ఆదాయం లెక్కిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు

నంబులపూలకుంట, మార్చి 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గూటి బైలు గ్రామం తిమ్మమ్మవ ఎ్రి మానులోని తిమ్మమాంబ ఆలయంలో కమిటీ సభ్యులు, అర్చకులు ఆధ్వర్యంలో ఆదివా రం తిమ్మమాంబ ఉత్సవాల ఆదాయం లెక్కింపు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ నెల 8న జరిగిన శివరాత్రి ఉత్సవాల సందర్భంగా తిమ్మమ్మ మర్రిమానులోని తిమ్మమాంబ ఉత్సవాలకు విచ్చేసిన భక్తుల నుండి వచ్చిన కానుకలు, ఆదాయం రూ. మూడు లక్షల నాలుగువేలు, ఖర్చులు రూ. మూడు లక్షల అరవై రెండు వేలు. నంబులపూలకుంట మండలం నుండే కాకుండా ఇతర మండలాల నుండి, కర్నాటక, తమిళనాడు, తెలంగాణా ప్రాంతాల నుండి విచ్చేసి వారి ముక్కుబడులు సమర్పించుకున్నారు.

## అలరించిన అరణ్యరోధన నాటకం



కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, మార్చి 10 ప్రభాతవార్త

స్థానిక లలిత కళాపరిషత్ ప్రాంగణంలో ఆదివారం ప్రదర్శించిన అరణ్యరోధన నాటకం ఆహుతులను ఎంతగానో అలరించింది. లలిత కళాపరిషత్ మాజీ కార్యదర్శి నరసింహమూర్తి జన్మదినం సందర్భంగా ప్రదర్శించిన నాటికలో సాంఘిక సాంస్కృతిక అంశాలను జోడించి రూపొందించారని పలువురు వక్తలు కొనియాడారు. లలిత కళాపరిషత్ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య అధ్యక్షతన ప్రదర్శించిన నాటికను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా నాటిక రచయిత దీపికాప్రసాద్, డైరెక్టర్ వెంకట్‌ను పలువురు ప్రశంసలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో లలిత కళాశాల పరిషత్ కార్యదర్శి పద్మజ, తదితర కార్యవర్గసభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి రథోత్సవం

తాడిపత్రిఅర్బన్, మార్చి 10 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలిం గేశ్వం స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం స్వామి వారి రథోత్సవం అంగరంగవైభంగా జరిగింది. శ్రీబుగ్గరామలిం గేశ్వరస్వామి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి రథంపై వుంచి టెంకాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. మొదట గాంధీకట్ట నుండి ప్రారంభమై మెయిన్‌బజార్, శ్రీఅభయాం జనేయస్వామి విగ్రహం సర్కిల్ మీదుగా భాజాబజంత్రీలు, మేళతాళాల నడుమ సాగిన రథోత్సవం తిరిగి గాంధీకట్ట వద్దకు చేరుకుంది. రోడ్డు వెంబడి భక్తులు స్వామివారిని దర్శించుకుంటూ పూజలు నిర్వహించారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు రథం లాగేందుకు ముందుకు వచ్చారు. రథోత్సవానికి హాజరైన భక్తులు రథంపై పూలు చల్లుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. శివనామస్మరణతో వీధులు మారుమ్రోగాయి. ర థోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పా టు చేశారు. తిరుణాల స ందర్భంగా ఏర్పాటు చేసిన దుకాణాలు ప్ర జలతో సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పివిఎస్ ఆంజనేయులు, కమిటీ సభ్యులు రమేష్, అంబటి రాఘవేంద్రారెడ్డి, హరిప్ర సాద్, అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మ, నందు స్వా మి, రామ కృష్ణశర్మ, మహేష్ శర్మ, రవి శర్మ, తేజస్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## కమనీయం శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి కళ్యాణం



కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మార్చి 10 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం బ్రహో త్సవాల్లో భాగంగా ఆదివారం ఉద యం శ్రీబుగ్గ రామ లింగేశ్వ రస్వా మి, శ్రీరాజరాజేశ్వరి దేవి అమ్మ వారి కళ్యాణం కమనీ యంగా జరిగింది. ఆలయం ఆవరణలో వివిధ రకాల పుష్పాలు, మామిడి తోరణాలు, అరటిబోదెలతో ఏర్పాటు చేసిన మండ పంలో శ్రీపార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకం గా అలంకరించి మంగళవా యిద్యాలు, సుగంధ పుష్పాలతో వేదపండితులు నందుస్వామి, గిరిస్వామి, శంకరయ్యశర్మ, చక్రిస్వామి, రవిశర్మ, మహేష్ శర్మ, తదితరులు స్వామివారి కళ్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వ హించారు. అధిక సంఖ్యలో దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. హాజరైన వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులు హాజరై స్వామివారి కళ్యాణా న్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పివిఎస్ ఆంజనే యులు, కమిటీ సభ్యులు అంబటి రాఘవేంద్రారెడ్డి, రమేష్, హరిప్రసాద్, ఆలయ సిబ్బంది, అర్చకులు రామకృష్ణశర్మ, గంగాధర్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## తులసి మొక్కలు పంపిణీ



తులసి మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మార్చి 10 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని నంద్యా లరోడ్డులో వున్న రామాలయం వద్ద, గణేష్‌నగర్‌లో ఆదివారం రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవల్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తుల సి మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. 24 గంటలు తులసి మొక్క లు ఆక్సిజన్ విడుదల చేస్తుంటా యని ప్రస్తుతం వాతావరణ కాలుష ్యం పెరిగిపోతున్న తరుణంలో తులసి మొక్కలు కొంత మేరకు దోహద పడతాయన్న ఉద్దేశ్యంతో వాటిని అందచేయడం జరిగిందని రుద్రశక్తి అర్బన్ రూరల్ డెవల్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు భీమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సుజాత, సువర్ణ, వెంకటరామిరెడ్డి, పురందేశ్వర్‌రెడ్డి, వైష్ణవి, శ్రీనివాసులు, లక్ష్మీప్రశాంత్‌రెడ్డి, మోక్షిత, అచ్చి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి టిడిపి పార్టీలోకి చెరికలు



పార్టీ కండువ కప్పీ పార్టీలోకి ఆహ్వానిస్తున్న కందికుంట

నల్లచెరువు, మార్చి 10, ప్రభాతవార్త:

కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్ర సాద్ ఆదేశాల మేరకు హిందూ పురం పార్లమెంట్ టిడిపి అధికార ప్రతి నిధి ఉభిచెర్ల గంగాధర్, పోలేవా ండ్లపల్లికి చెం దిన మాజీ ఎంపిపి జయ రామిరెడ్డి, నీలంవాం డ్లపల్లికి చెందిన ఈశ్వరయ్యల ఆధ్వర్యంలో గాండ్లపెంట మండలం పోతంవాండ్లపల్లి వాసులు జైభరత్‌రెడ్డి, శ్రీనివా సులును కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్య ంలో పార్టీ కండువ కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందికుంట వెంకటప్రసాద్ తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారందరం టిడిపిపార్టీ అధికారం చేపట్టే విధంగా కృషి చేయాలని, జగన్ పాలన సైకో పాలనపై మాకు విసుగు పుట్టిందని, అతను చేసిందేమి లేదన్నా రు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం జరుగుతుందని భావించి తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు.

## 12 మద్యం ప్యాకెట్లు స్వాధీనం

యల్లనూరు, మార్చి 10 ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బక్కొల్ల శ్రీరాములు అనే వ్యక్తిని ఆదివారం అరెస్ట్ చేసి అతని వద్ద నుండి మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సుబ్రమణ్యం తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి తిమ్మంపల్లిలోని పెట్రోల్‌బంకు వద్ద మద్యం అమ్ముతున్న బక్కొల్ల శ్రీరాములును అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 12 టెట్రా మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## జాతీయస్థాయి అబాకస్‌కు వాగ్దేవి విద్యార్థుల ఎంపిక

యాడికి, మార్చి 10 ప్రభాతవార్త

విజయవాడలో ఆదివారం జరిగిన జాతీ యస్థాయి అబాకస్ పోటీలకు నలుగురు విద్యా ర్థులు ఎంపికైనట్లు వాగ్దేవి స్కూల్ యాజ మాన్యం తెలిపింది. స్టార్ జూనియర్ లెవెల్- 2లో మొదటి బహుమతి బి.హేమశ్రీ, రెండవ బహుమతి గంగభవిష్య, రాష్ట్రస్థాయిలో మొ దటి రెండు బహుమతులు సాధించినట్లు శివా రెడ్డి తెలిపారు. జూనియర్ లెవెల్-2లో మొ దటి బహుమతి బి.హిమశ్రీ, మూడవ బహు మతి తనూజ ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి లో ఉత్తమ ర్యాంకులు సాధించినందుకు కరస్పాండెంట్ రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ఉపాధ్యాయురాలు రాధ, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



అబాకస్‌లో విజేతులుగ నిలిచిన విద్యార్థులు

## రేషన్ బియ్యం స్వాధీనం

యల్లనూరు, మార్చి 10 ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఆదివారం స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సుబ్రమణ్యం తెలిపారు. అక్ర మంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి ఒక బొలెరో వాహనంతో పాటు ఆటోను అదుపులోకి చేసుకుని అందులో వున్న 1345 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.



ఆటోను స్వాధీనం చేసుకున్న దృశ్యం

## టీచర్ల ట్రాన్స్‌పర్ ఆర్డర్ల షీల్డ్ కవర్‌ను ఓపెన్ చేసిన డీఈవో

### 37 ఆర్డర్లలో 9 వెనక్కి పంపించిన అధికారులు

### నేడు జిల్లాకు రానున్న మరొక షీల్డ్ కవర్

అనంతపురం న్యూటౌన్, మార్చి 10 ప్రభాతవార్త

ఈనెల 5న జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చిన టీచర్ల ట్రాన్స్‌పర్ ఆర్డర్ల షీల్డ్ కవర్‌ను డీఈవో బి.వరలక్ష్మి ఆదివారం సాయంత్రం ఓపెన్ చేశారు. అందులో 18 స్కూల్ అసిస్టెంట్లు, 19 ఎస్జీటీలు మొత్తం 37 ఆర్డర్లు వచ్చాయని వాటిలో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో తొమ్మిది ఆర్డర్లను రాష్ట్ర కార్యాలయానికి వెనక్కి పంపించామని డీఈవో వార్తకు తెలిపారు. మిగిలిన 28 ఆర్డర్లకు డీఈవో తన పేరుతో ప్రొసిడింగ్‌లను తయారు చేసి వాటిని ఆయా హైస్కూల్స్ హెచ్‌ఎంకు, ఆయా మండల ఎంఈవోలను డీఈవో ఆఫీసుకు పిలిపించి అందజేశారు. డీఈవో పేరుతో ట్రాన్స్‌పర్ ఆర్డర్లు అందుకున్న ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు మే 1న రిలీవ్ అయ్యి అదే రోజు కొత్త స్థానంలో జాయిన్ కావాలని డీఈవో తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సోమవారం మరొక షీల్డ్ కవర్ వస్తుందని, వాటిని కూడా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకెళ్తామని డీఈవో తెలిపారు. షీల్డ్ కవర్‌లో తమ పేరు ఉందో లేదోనని తెలుసుకోవడానికి ట్రాన్స్‌పర్ కోసం ప్రయత్నాలు చేసిన పలువురు టీచర్లు విద్యాశాఖ ఉద్యోగులకు ఫోన్లు చేయగా, మరి కొందరు డీఈవో ఆఫీసుకు రావడంతో...షీల్డ్ కవర్‌లో ఉన్న పేర్లు బయటకు చెప్పకూడదని డీఈవో చెప్పారు కాబట్టి తాము చెప్పలేము అని సిబ్బంది చెప్పడంతో టీచర్లు నిరాశతో వెనక్కి వెళ్ళిపోయారు. అయితే సోమవారం వచ్చే మరొక షీల్డ్ కవర్‌లో అయినా తమ పేరు ఉంటుందో? లేదోనని పలువురు టీచర్లు డైలమాలో పడ్డారు.

## .తేదేపా వీరాభిమాని వేణుగోపాల్‌నాయుడు మృతి

అనంతపురం, మార్చి 10 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంజిల్లా గుత్తి మండలం రాజాపురం గ్రామానికి చెందిన వేణుగోపాల్‌నాయుడు గత నాలుగు రోజుల నుంచి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందారు. తెలుగుదేశం పార్టీ నాయకుడిగాను ప్రస్తుతం జిల్లా తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శిగాను కొనసాగుతున్న వేణుగోపాల్‌నాయుడు పరిటాల రవి అభిమానిగాను పరిటాలశ్రీరామ్ విధేయుడుగాను ఉంటూ గుంతకల్ నియోజకవర్గం టిడిపి యువనేత పెరుమాళ్ల జీవానందరెడ్డి అనుచరుడుగా తన జీవితాన్ని కొనసాగిస్తున్న సందర్భంగా అకస్మాత్తుగా కేవలం 37 ఏళ్ల వయస్సులోనే తనువు చాలించాడు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. గుత్తి పట్టణంలోని బిసి కాలనీలో నివసిస్తున్న వేణుగోపాల్‌నాయుడు అటు కుటుంబం ఇటు రజాపురంలోనూ పొలాలు కలిగి ఉండి తెలుగుదేశంపార్టీకి విధేయులుగా కొనసాగుతున్నారు. ఆకస్మికంగా వేణుగోపాల్‌నాయుడు మృతి చెందడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజాపురం గ్రామ ప్రజలు శోక సంద్రంలో మునిగిపోయారు. వేణుగోపాల్‌నాయుడు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పెరుమాళ్ల జీవానందరెడ్డి తెలిపారు.

## శంఖరావం సభాస్థలిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, మార్చి 10 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఉమ్మడి అనంత పురం జిల్లాలో ఎన్నికల శంఖారావం పేరుతో పర్యటస్తున్న విషయం తెలిసిందే., అందులో భాగంగా అనంతపురం నగరంలో ఈ నెల 11వ తేది అనంతపురం జిల్లాకు రాను న్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం ఉదయం వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, టిడిపి నాయకులతో కలిసి చర్చించారు. సభకు వచ్చే నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశ: ఉందన్నారు. సభ ఏర్పాట్లను టిడిపి అగ్ర నేతలు దగ్గర ఉంటే పూర్తి చేస్తున్నారు.



సభా స్థలిని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

